ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO నంపుటం 50 : సంచిక 259

సోమవారం 23-12-1963 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర పత్రికి చందా వివరం

ఏడాదికి అడ్వాన్సు చందా	...	రు. 28	00
అర్ధ సంవత్సరానికి చందా	...	14	00
మూడు నెలలకు చందా	...	7	00
వెల చందా (పోస్టుఖర్చులు)	...	2	50
విడి ప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		12

(చందాలు ముందుగా చెల్లించవలెను)
(పరిశీలనలోనూ, మధ్యలోనూ చందాలు మార్చరాదు)
పూర్తి చిరునామా తెలుపవలెను.

నాసర్ చౌ ఎన్ లైల చర్చలు సంపూర్ణంగా విఫలం

ప్రస్తుతం బాండుంగ్ మహాసభ ఏర్పాటుకు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుని వైముఖ్యం

కొలంబో ప్రతిపాదనలపట్ల తమ వైఖరి మార్చుకోడానికి చైనాప్రధాని తిరస్కృతి

వివాదం శాంతంగా తేల్చుకోవాలంటూ సమష్టి ప్రకటన

కైరో, డిసెంబరు 22 :

రెండవ బాండుంగ్ మహాసభకు ఇది సమయం కాదని అధ్యక్షుడు నాసర్ స్పష్టంచేశారు. చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై, చైనా-భారత సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటానికి సంప్రతింపులు ప్రారంభించటంపై తమ వాదాన్ని ఏమాత్రం సడలించలేదు.

వారంరోజులపాటు కైరోలో ఈ ఉభయనాయకులు జరిపిన చర్చల పర్యవసానం ఇది :

చైనా ప్రధాని శ్రీ చౌఎన్ లై అధ్యక్షుడు నాసర్‌తో చర్చలను ముగించినప్పిమ్మట ఇక్కడ జారీ చేయబడిన సమష్టిప్రకటన, చైనా భారత సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించటానికి కొత్తచర్యలేవీ సూచించలేదని రాయబార పరిశీలకులు పేర్కొన్నారు.

ప్రత్యక్ష సంప్రదింపులద్వారా యీ సరిహద్దు వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని సాధించటంలో భారత చైనాలమధ్య నెర్పడిన ఉద్రిక్తతను శాంతింపచేయటం కోసం కొలంబో మహాసభలో ప్రారంభించబడిన శాంతియుత చర్యలకు బలపరచాలని చైనా అరబ్ రిపబ్లిక్‌లు తమ దృఢనిర్ణయాన్ని వ్యక్తంచేశాయి.

ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించటం సాధ్యమేనన్న విశ్వాసంతోను నమ్మకంతోను ఉభయపక్షాలు చైనా భారత సరిహద్దు వివాదాన్ని సమిష్టిచేశాయి.

ఒక్కఅరబిక్ భాషలోమాత్రం జారీచేయబడిన యీ ప్రకటనకు యితరభాషల అనువాదాలను చైనాప్రధాని అభ్యర్థనపై వంపిణీ చేయకుండా నిలిపివేయటం జరిగింది. రెండవ బాండుంగ్ మహాసభనుగురించిన ప్రస్తావనవీటి అందులో కనిపించకపోవటం ఆ విషయమై ఉభయులకుగల అసంతృప్తిని సూచిస్తున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు, అయితే బాండుంగ్ భావనను పరిరక్షించటానికి కృషిసాగిస్తూనే వుంటానని వారు వాగ్దానంచేశారు.

ఆఫ్రోఏషియన్ దేశాలు, తమ వివాదాలన్నిటినీ సహజీవన పంచసూత్రాలకు బాండుంగ్ దశసూత్రాలకు అనుగుణంగా శాంతియుతంగా పరిష్కరించుకోవటం అవసరమని నాయకులు ఉభయులూ నొక్కిచెప్పారు.

సామ్రాజ్యవాదులనుగురించి, వలసవాదులను గురించి యీ ప్రకటనలో తరచు ప్రస్తావనలు చేయబడ్డాయి. ప్రాచీన అధునాతన సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించటానికి పోరాటం కొనసాగించటం ఆఫ్రోఏషియా దేశాల ప్రధానధర్మంగా యీ ప్రకటన హెచ్చరించింది.

ఫార్మోజాపై కమ్యూనిస్టు చైనాకుగల హక్కులను సంయుక్త అరబ్‌రిపబ్లిక్ బలపరిచినట్లు యీ ప్రకటన పేర్కొన్నది. సమితిలో చైనా కమ్యూనిస్టు చైనా మనేరు వరవటాన్ని యిది ఖండించింది.

కొరియా, వియత్నామ్‌ల ఏకీకరణకు యీ ఉభయదేశాల ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని బలపరుస్తూనే వుండటానికి ఉభయదేశాలు అంగీకరించాయి,

బాండుంగ్ సూత్రాలను, శాంతియుత సహజీవనాన్ని చైనా విశ్వాసంతో అనుసరిస్తున్నదని చౌ-ఎన్ లై నొక్కిచెప్పినట్లు యీ ప్రకటన తెలిపింది. సామ్రాజ్య వాదం పై అరబ్ దేశాలు సాగిస్తున్న పోరాటాన్ని చైనా సమర్థిస్తున్నట్లు, అరబ్‌దేశాలు అనుసరిస్తున్న శాంతి, తటస్థ విధానాలను అమోదించినట్లు, తమ నిర్ణయించుకున్న పద్ధతిలో సమైక్యం కావటానికి అరబ్ దేశాల వాంఛను, బలపరుస్తున్నట్లు గూడా శ్రీ చౌ తెలియజేశారు.

పశ్చిమాసియాలో అనుసరించ బడుతున్న సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిస్తూ ఆలాంటి విధానం వల్ల ప్రపంచశాంతికి గల ప్రమాదాలను ఉభయులు గమనించినట్లు యీ ప్రకటన తెలిపింది.

"పాలస్తీనా, ఎమెన్, ఓమాన్ ప్రజల హక్కులను కమ్యూనిస్టుచైనా మద్దతును గురించి చౌ ఎన్ లై వాగ్దానం చేశారు. సంయుక్త అరబ్ రిపబ్లిక్‌యొక్క తటస్థ విధానాన్ని ఆమోదిస్తూ, అంతర్జాతీయ రంగంలో యీ దేశం నిర్వహించిన పాత్రను ఉయస అభినందించారు.

ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో పరస్పరం ప్రతినిధి బృందాలను యిలోధికంగా పంపటానికి ఉభయదేశాలు తగు చర్యలు తీసుకుంటాయి" అని యీ ప్రకటనలో వుంది.

ఆఫ్గన్ జాతీయ శాసనసభా అధ్యక్షుడు అబ్దుల్ జహిర్ నాయకత్వాన ఆఫ్గన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈనెల 19వ తేదీన న్యూఢిల్లీలో విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను కలుసుకున్నారు. ఈ చిత్రంలో డా॥ అబ్దుల్ జహిర్, చాగ్లాలను చూడవచ్చు.

ఆల్జీరియాకు చౌ-ఎన్-లై రాక

అక్కడకూడా చుక్క ఎదురయ్యే సూచన

లండన్, డిశంబర్ 20: ఆల్జీరియాలో శ్రీ చౌకు అంత ఉత్సాహభరితమైన స్వాగతం కాకపోయినప్పటికి స్నేహపూర్వకమైన స్వాగతంమాత్రం లభిస్తుందనటంలో సందేహం లేదు. ఈఅర్థంలో ఆయన సాధించినదానికంటె ఆల్జీరియాలో ఎక్కువ సాధించే అవకాశం అంతగా కనిపించటంలేదని లండన్, పారిస్ నగరాల్లోని అభిజ్ఞవర్గాలవారు సూచించారు.

ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటంలో ఇన్వా, ఎఫ్. ఎల్. ఎన్‌ను అనేక విధాలుగా సహాయం చేసివున్నది. సైనిక సమ్మేళనకంటె ఆర్థిక సహాయమే ఎక్కువగా చేసింది. తత్ఫలితంగా యీ ఉభయదేశాలమధ్య ఒక బంధం ఏర్పడి, తమను ప్రతినిధివర్గాలు ఉభయత్రా పర్యటనలు సాగిస్తూ వచ్చాయి. అయితే స్వాతంత్ర్యానంతరం, ఆల్జీరియా, సోవియట్ యూనియన్‌కు సన్నిహితంగా వ్యవహరిస్తున్న మాటనలు కావస్తున్నాయి. బెన్‌బెల్లా ప్రభుత్వానికి మాస్కోతోపాటు ఫ్రెంచి కమ్యూనిస్టులుగూడా నిస్సంకోచంగా బహిరంగపరిచివున్నారు. అదే పద్ధతిలో బెన్‌బెల్లా, అల్జీరియా పరిశీలన నిషేధపు ఒడంబడికపై సంతకంచేసివున్నారు.

నా ఎస్ కై యిక్కడికి చేరుకుంటున్న సమయంలో ఆల్జీరియన్ ఉన్నతాధికార బృందం ఒకటి మాస్కో చేరుకున్నది.

ఈ ఆల్జీరియా, యుగోస్లావియాలోగూడా స్థిరంగానే వుంటున్నందువల్ల, యింకో బాండుంగ్ మహాసభ ఏర్పాటుకు బెన్‌బెల్లా అంగీకరించక పోవచ్చునని భావించబడుతున్నది. ఈ పరిస్థితుల్లో శ్రీ చౌ ప్రతిపాదనకు ఆల్జీరియా అంత శీఘ్రంగా అంగీకరించక పోవచ్చు.

సమానహోదా జీతాలతో ఒకే సెంట్రల్ సర్వీస్

ఆర్థికమంత్రి టి. టి. కె. సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 :

అందరికీ సమానమైన హోదా, ఒకేవిధమైన జీతాల గ్రేడులు లభింపజేస్తూ, ఏకైక 'సెంట్రల్ సర్వీస్' ఏర్పాటు చెయ్యాలనీ, ఉద్యోగులు తను అభిరుచినిబట్టి ఆయాశాఖలను ఎన్నుకోవాలనీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ సూచించారు.

అఖిల భారత సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం తమ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ప్రస్తుతంరాష్ట్రాల ఉద్యోగులలో అసంతృప్తిని, అసమర్థతకు దారితీస్తున్నాయనికూడా ఆయన అన్నారు.

ఈ సందర్భంలో మిగతాశాఖలుకూడా తమతో పోటీపడుతున్నాయని వీరే ఒక నిర్ణయానికి రాగలమని అనుకున్నామని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

ప్రత్యక్ష, పరోక్షపన్నుల సంఘాల విభజనను గ్రహించి ఆదాయం పంచి పెడుతూ ఎందుకో ప్రయత్నం చెయ్యటంతో కస్టమ్స్ ఎక్సైజ్ శాఖాధ్యక్షులు చాలా వరకూ తొలగిపోయారని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

1954 లో నిర్మాణమైన, ఆ తరువాత విడనాడిన "సర్వీస్‌భాగ్"ను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందనీ, అందులో కొందరు సీనియర్ అధికారులు స్థానం లభించగలదని ఆయన వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు గురించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ కృష్ణమాచారి చెప్పారు. పిల్లలకు వసతి, విద్య, వైద్య సౌకర్యాలు సూపించటంద్వారా ఉద్యోగులను బదిలీచేయడము హింస (రెండవ పేజీ చూడుడు)

(5 వ పేజీ చూడుడు)

మూగవాళ్ళ ముష్టియుద్ధం : పోలీసుల చిక్కు సమస్య

బనారస్ డిశంబర్ 22: గంటలు కొట్టటం ఎందుకో స్థానిక పోలీసు స్టేషన్ అధికారికి తెలియక, అక్కడి వారికి ఒక సమస్యైన ఉదంతము తెలియవచ్చింది. మూగవాళ్ళలో ఒకడు మరొకనికి రు 5 లు బాకీపున్నదట, ఇందువల్ల జబ్బరుగా కొట్టాడు కుంటూ వుండే పోలీసులు వాళ్ళను స్టేషన్‌కు పట్టుకువచ్చి వారిపై కేసు నమోదు చేశారు.

కాని కొట్టాటలో మూగవాళ్ళు చేయిలో చేయి వేసి బలప్రదర్శనకు దిగారు. పోలీసులు అధికారులు వారిని ప్రశ్నించి వారు మూగవాళ్ళు అని తెలుసుకుంటూ వుండగా ఇద్దరు మూగవాళ్ళలో సంతకాలు చేయించి వారిని వదలివేశారు.

మరో రెండేళ్లపాటు భారత్‌కు అమెరికా ఆయుధసహాయం

ఉన్నత అధికారులస్థాయిలో చర్చలు : జనరల్ టెయిలర్ నివేదిక పరిశీలించిన తర్వాత రవాణా ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 :

అమెరికా సేనాపతుల మండల అధ్యక్షుడు జనరల్ టెయిలర్ మన దేశం సందర్శించి వెళ్లిన ఫలితంగా భారత్‌కు అమెరికా ఆయుధ సహాయం వచ్చేవేడు, ఆపైవేడు కొనసాగడం ఇప్పుడు తథ్యమని తెలుస్తోంది.

జనరల్ టెయిలర్ మనదేశానికి రాకముందే, ఏదో రూపేణా భారత్‌కు అమెరికా ఆయుధాలు సమకూర్చేందుకు అమెరికా ప్రభుత్వం ఖరారుగా నిర్ణయించివున్నదీ తెలిసింది.

ఇప్పుడు రవాణా అవుతున్న 6 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలుగాక, కొత్తగా సమకూర్చే ఆయుధాలవిలువ 3 కోట్ల డాలర్ల వరకూ ఉండవచ్చునని ఢిల్లీలోని అధికారవర్గాలలో వినిపిస్తున్నది. ఎంతసహాయం అవసరం, ఇప్పటినుంచి ఈ సంవత్సరానికి ఆ సహాయం ఏ రకంగా ఉండాలనే విషయంపై ఉన్నత అధికారులస్థాయిలో చర్చలు జరుగుతున్నట్లుగా ఉంది.

ఇక్కడ ప్రచారంలోఉన్న వార్తలనుబట్టి, ఈ కొత్త సహాయం విషయం లవ్వదేఒక నిర్ణయం జరుగుతూంది. అయితే, జనరల్ టెయిలర్ విదేశాంగశాఖకు రక్షణ కార్యాలయానికి నివేదిక అందజేసిన తర్వాతగాని భారతదేశానికు అమెరికా ఆయుధసాయం ప్రారంభంకావు.

జనరల్ టెయిలర్ భారత పర్యటనకు సంబంధించి రెండుసిఫారసులు చాలా ముఖ్యమైనవి ఉన్నవి. ఒకటి భారత్‌కు ఆయుధ సహాయం కొనసాగింపు విషయంలో అమెరికాకు అడ్డుకలిగింది దురభిప్రాయాలు టెయిలర్ యాత్రద్వారా నివృత్తికావచ్చు చైనా దండయాత్రకు పూర్వమే దీనికి సంబంధం ఉంది. రెండవది అమెరికా ప్రజలు భారత్‌పై చైనాదండయాత్ర జరిగినప్పటి నుంచి ఇటీవలి నెలలో సంభవం కాదనే గాక, అసలు జరుగుతుందంటే దండయాత్ర జరగకపోవచ్చునే అభిప్రాయంగా ఉన్నారు. అందువల్లనే భారతదేశం ఎంత నొక్కిచెప్పినా జరూరుగా ఆయుధాలు సంపాదించవలసిరదని కున్నారు. అయితే ఇంతమాత్రంతో ఆయుధాల రవాణాకు అంతరాయం కల్గిందని కాదు. మొత్తంమీద భారత్‌కు ఆయుధ సహాయంపట్ల అమెరికా ధోరణి కొద్దిగా మారింది. ఇందుకు అనేక కారణాలు చెప్పవచ్చు. కాని ఇటు భారతప్రభుత్వంద్వారా కూడా సమైక్య ప్లానింగ్, సత్వర నిర్ణయాలు లేకపోవడం కూడా కొంతవరకు కారణం.

ఇక జనరల్ టెయిలర్ రాబట్టెందిన రెండవ అంశం 'సైనికస్థాయిలో సంబంధించినంతవరకూ అంతఖచ్చితంగా ఉండటం అవసరమని టెయిలర్ భారత అధికారులకు నచ్చజెప్పారట. అంటే భారత సైన్యం పరిగా ఎంతవరకూ విస్తరింపబడుతుందో తెలపాలని అమెరికా కోరుతున్నట్లు అర్థం.

కొన్నాళ్లక్రితం రక్షణమంత్రి శ్రీ చవాన్ చైనా వచ్చి వెనుదిరిగేటప్పుడు భారత ప్రభుత్వం ఆరు పర్వత సైనికదళాలను ఏర్పాటు చేయదలచినట్లు చెప్పారు. ఆ తరువాత మరో రెండు మూడు దళాలను ఏర్పాటుచేయడం అవసరమని రక్షణశాఖ అనుకున్నట్లు తెలియవచ్చింది. భారత సైనిక, వైమానిక అధికారులతో ఈ విషయాలన్నీ జనరల్ టెయిలర్ కూలంకషంగా చర్చించి ఉంటారు.

అమెరికా సహాయానికి సంబంధించిన రాజకీయ సమస్య మరీ చిక్కుగాఉంది. భారత సైనికతికి పెరగరాదంటూ పాకిస్తాన్ అదే పనిగా గోలచేస్తున్న గనుక, అమెరికా ఆయుధ సహాయం విషయంలో ఎటుపోతే ఏమవుతుందో నన్న ఆతిజాగ్రత్తలో ఉంది.

అత్యున్నతమైన రాజకీయనాయకస్థాయిలో గాని ఈ అపోహలు తొలగించడానికి వీలులేదు.

ఈ లోపున భారత్‌కు సూపర్‌జెట్ యుద్ధ విమానాల సమకూర్పు విషయం పునరాలోచించవలసిందిగా భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వాన్ని అడిగినట్లు స్పష్టంగా తెలిసింది. ఇటువంటి విమానాలు భారత్‌కు అవసరంలేదని అభిప్రాయంతో పాశ్చాత్యరాజ్యాలుఉన్నాయి. చాలా వత్తిడితో కూడుకున్నదని, అదిగాక తగినన్ని దొరకవని కారణాలు చెప్పారు.

ఈ విషయంలో భారత ప్రభుత్వం తరఫున ఏదో విధంగా అమెరికాకు నచ్చజెప్పగలిగారట.

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, డిశంబర్ 21: లోక్‌సభను నేడు నిరవధికంగా వాయిదావేశారు.

సప్తమ నౌకాదళంపట్ల పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరి

—ఆయూబ్ వివరణ

కరాచీ, డిసెంబరు 22 :

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అమెరికన్ సప్తమ నౌకాదళం సంచారం వల్ల, ఎటువంటిపరిస్థితి ఏర్పడేది తాము అంచనా వేస్తున్నామని, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇవాళ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఇందువల్ల ఆ ప్రాంతంలో కల్లోలం పెరుగుతుందా లేక అగుతుందా అనే ఈ ఆలోచన అన్నారు.

అమెరికా భావిస్తున్నట్లు జనరల్ టెయిలర్ కుమారుడు తమతో ఈ విషయం చర్చించినట్లు శ్రీ అయూబ్ చెప్పారు.

పాకిస్తాన్, ఇండోనేషియా చైనా వాంఛిస్తున్న బాండుంగ్ మహాసభను భారతదేశం ఎందుకు వ్యతిరేకిస్తున్నదో తనకు తెలియడం లేదన్నారు.

తటస్థరాజ్యాల మహాసభ ప్రతిపాదనను సమర్థిస్తూ భారతదేశం తటస్థరాజ్యాలను మోసపుచ్చడానికి ప్రయత్నిస్తోందని అందరికీ తెలుసు, అయినా కాదేదో తటస్థరాజ్యంగా నిగ్రహించుకోవాలని భారతదేశం అంటాలు పడుతోందని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యనంతా స్వస్థంగా పరిష్కరించి స్వయంనిర్ణయ ప్రతిపత్తి అంగీకరించేవరకూ [illegible]

భారత దౌత్యప్రతినిధి పట్లవర్ణవివక్షణ

దక్షిణ రొడీషియా హోటల్‌లో ప్రవేశం నిరాకరణ : కమీషనర్ నిరసన

సాల్స్‌బరీ, డిసెంబరు 21 :

తమదుమా రైవట్ల సమాచార విభాగం ఉద్యోగివట్ల దక్షిణ రొడీషియాలో ఒక హోటల్ మేనేజర్ నిన్న వర్ణవివక్షణ చూపినందుకు కేంద్ర ఆఫ్రికా సమాఖ్యలోని భారత కమీషనర్ శ్రీ ఎస్. కె. విల్‌ఫ్రెడ్ ఈవేళ లాంఛనప్రాయంగా నిరసన తెలియజేశారు.

కుమారి శాంతి విల్‌ఫ్రెడ్‌కు, సమాచార విభాగం ఉద్యోగి శ్రీ కె. ఎస్. గ్యాండ్‌కలో సాల్స్‌బరీలోని (ఇది ఉత్తర రొడీషియా రాజధాని లుసాకా- సాల్స్‌బరీ నగరాలమధ్య ఉంది) ఒక హోటల్‌లో ప్రవేశం నిరాకరించారు. శ్రీ గ్యాండ్ శ్రీమతి ఇందిరాగాంధీనెంట ఉత్తర రొడీషియాలో పర్యటించి సమాఖ్య ప్రధాని సర్‌రాయ్ వెలెన్‌స్కీని కలుసుకునేందుకు వెడుతున్నారు.

"కుమారి విల్‌ఫ్రెడ్ నాతో పాటు లుసాకానుంచి బయలుదేరింది. కొన్నిగంటల పాటు కారులో ప్రయాణం చేసిన తరువాత మాకిద్దరికూ ఆకలిదప్పిక కలిగాయి. అందుకని కలోయ్‌లో ఆగాం. ఒక హోటల్‌లోకి వెళ్లి టీ ఇమ్మన్నాం. మమ్మల్ని లోపలికి రానివ్వేదిలేదనీ కావాలంటే బయటకూర్చోపెట్టి "సర్వు" చెయ్యగలమనీ హోటల్ మేనేజర్ అన్నాడు. అని శ్రీ గ్యాండ్ ఎ. ఎస్. పి. విలేకరికి తెలియజేశారు.

హోటల్ మేనేజరుకు తాము తమవద్ద ఉన్న దౌత్యప్రతినిధి కార్డుచూపామనీ అయినప్పటికీ తనకు ఇష్టమైన వారిని మాత్రమే లోనికి రానిచ్చే అవకాశం తనకు ఉన్నట్లు అతడు చెప్పాడనీ కూడా శ్రీ గ్యాండ్ తెల్పారు.

ఆ మీదట తాము, కుమారి విల్‌ఫ్రెడ్ వుపహారం చెయ్యకుండానే హోటల్‌నుంచి బయలుదేరామని ఆయన చెప్పారు.

దక్షిణ రొడీషియాకు వచ్చిన తరువాత తమకు ఇలాంటివే మరో రెండు అనుభవాలు కలిగాయనీ, అయితే ఆ రెండు సందర్భాలలోనూ తాము దౌత్యప్రతినిధి కార్డుచూపగానే హోటల్ నిర్వాహకులు "సర్వ్" చేశారనీ కూడా శ్రీ గ్యాండ్ అన్నారు.

ఎ. ఎఫ్. పి. విలేకరి టెలిఫోన్ చేసి కనుక్కోగా హోటల్ మేనేజర్ బెర్నార్డ్‌పాల్ ఇట్లా అన్నాడు: ఒక భారతీయ మహిళ, మరొక పెద్దమనిషి భోజనశాలలో తమకు వసారం పెట్టమన్నారు. అక్కడ యూరపియన్లకు మాత్రమే పెడ్తామనీ, కావాలంటే బయట పెడ్తామనీ నేను వారికి చెప్పాను."

తనకు ఆ పెద్దమనిషి దౌత్యప్రతినిధి కార్డుచూపించాడని లంగికమ్తూ పాల్ ఇంకా ఇలా అన్నాడు : అయితే ఏం. పెద్దపట్టణాలలో ఏ ఇబ్బంది ఉండకపోవచ్చు. కాని మా పక్కన్ టూరు హోటలుకు వచ్చేవారిలో అధిక సంఖ్యాకులు రైతులు. భోజనశాలలో యూరపియన్లు కానివారికి పెడ్తామన్నా వారంతా వెళ్లిపోతారు.

"యూరపియన్లు కానివారికి కూడా పెడ్డం చాలని ప్రభుత్వం ఆదేశిస్తే, ఆ పని అప్పుడు చేస్తాం."

'గ్లేడర్ డ్రోప్స్'

ముఖ్యమంత్రి చే ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి ఇవ్వాళ ఉదయం నగరానికి 7మైళ్ళ దూరంలో నాగార్జునసాగర్‌రోడ్డు ప్రక్కన 'గ్లేడర్ డ్రోప్స్'కు ప్రారంభోత్సవం చేస్తూ ఈ విమానాశ్రయంవల్ల రాజధానిలోని యువతీ యువకులకు విమానాలు నడిపే శిక్షణ నేర్చుకునే అవకాశం లభిస్తున్నదని, ఇటువంటి సంస్థలు విజయవాడ ప్రాంతాలకు విస్తరించినప్పుడు అధిక సంఖ్యాకంగా యువతీ యువకులు విమానాలునడిపే విద్యను నేర్చుకుని మన వైమానికదళాన్ని పరిపుష్టం చేయగలరని ఆశిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వైమానికక్లబ్ అధ్యక్షుడు ఈ ఉత్సవం ఏర్పాటు చేయబడినది. ఈ విమానాశ్రయ నిర్మాణానికి లోడ్డపడి కార్యవర్గంనుండి విరమించుకున్న శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, శ్రీ ఎం. వి. లక్ష్మీపతికు పాలకవర్గం పుష్పమాలలు సమర్పించింది.

ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎం. వి. పాప్ స్వాగతవాక్యాలుపల్కారు. శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ మాట్లాడారు. క్లబ్ కార్యదర్శి కరోవెల్ ఎం.ఎం. అలీ అభినందనలు తెలిపారు. ఒక గ్లేడర్‌లో శ్రీ పి. జి. రెడ్డి విమానాశ్రయంలో దిగారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశాక అతిథులకు అల్పాహారంలు పంచిపెట్టారు.

ఇంతవరకు ఈ విమానాశ్రయ నిర్మాణానికి లక్షా ఇరవై వేల రూపాయలు అయింది. నాలుగులక్షల వ్యయం అవుతుందని అంచనావేశారు.

సింకియాంగ్ ముస్లింల పరారీ

70 వేలమందికి రష్యాలో ఆశ్రయం

మాస్కో, డిసెంబర్ 21 : సింకియాంగ్‌కు చెందిన 70 వేలమంది ముస్లింలు నిరుడు చైనీయుల హింసలుభరించక, రష్యాలోసోవియట్ రిపబ్లిక్, కజాక్‌స్థాన్ రిపబ్లిక్‌కు శరణార్థులుగా వచ్చినట్లు గ్రామీణ విశ్వవిద్యాలయం తెలిసింది.

చేరిన ముస్లింలు సింకియాంగ్ నుంచి సోవియట్ యూనియన్‌కు పారిపోలు వచ్చిన సంగతి అధికారుల వర్గాలద్వారా బుజువుపడడం ఇదే ప్రథమం. చైనీయులు ముస్లింలను ఎప్పటి నుంచో హింసలుపెట్టి, బలవంతపుచేతల్లో చైనా సంస్కృతిని అంగీకరించేటట్లు చేస్తున్నారు.

తరువాత చైనా సమీపశాఖలు ఒక ప్రకటన చేస్తూ, తన వైఖరిని సోవియట్ యూనియన్ తారుమారుచేసిందని ఆరోపించింది. సమితి సమస్యలలో ఆఫ్రోఏషియా రాజ్యాలకు ఇతోధిక పైన ప్రాతినిధ్యం ఉండాలని చైనా కోరుతోందని కూడా ఆ ప్రకటన తెలియజేసింది.

కాంగ్రెసు అధ్యక్షుని స్పెషల్

పి. సి. సి. కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, డిసెం 22: భువనేశ్వర్ నెల్లూరులు 40 మూడవ తరగతి టికెట్లకు అవకాశ మున్నదనీ, వెళ్లదలచుకున్న ప్రతినిధులు, సందర్శకులు వెంటనే ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. చొక్కారావు ప్రకటించారు.

రాజోలిబండ కుడికాల్వ నిర్మాణం

మంత్రి శ్రీ ఎ. సి. వివరణ

కర్నూలు, డిసెంబరు 22 : రాజోలిబండ కుడికాల్వ నిర్మాణ సమయమై ఆంధ్ర; మైసూరు ముఖ్యమంత్రులు మార్చిలో సమావేశము జరుపుదురు, అప్పుడు ఆ కుడికాల్వ నిర్మాణానికి దిన్నుందని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పినట్లు తెలిసింది.

సవితిసంఘాల విస్తరణ సమస్యపై రష్యావైఖరి మార్పు

చైనా ధోరణిపట్ల సోవియట్ నిశిత విమర్శ

మాస్కో, డిసెంబరు 22 :

మరికొన్ని తటస్థరాజ్యాలకు ప్రవేశం కల్పించేందుకుగాను సమితి ఉన్నతస్థాయి సంస్థలను విస్తృతపరచే సమస్యపట్ల తన వైఖరిని మార్చుకున్నందుకు చైనాను సోవియట్ యూనియన్ నేటి రాత్రి విమర్శించింది.

చైనావైఖరి మూలంగానే ఆ సంస్థల విషయంలో తలపెట్టిన మార్పులకు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ ఓటుచేయవలసివచ్చిందని మాస్కోరేడియో ప్రసారంచేసిన విదేశాంగశాఖ ప్రకటన పేర్కొన్నది.

సమితిలో తనకు "న్యాయంగా ఉండవలసిన హక్కులను" ఇంతవరకూ పొందలేకపోయిన చైనా ఈ సవరణలను ఆమోదిస్తున్నట్లు నిస్సంకోచంగా ప్రకటిస్తే, సమితి నిబంధనావళిని సవరించడానికి సోవియట్ యూనియన్ సమ్మతించిందని ఈ ప్రకటన తెలియజేసింది.

కాని తానీ విషయంలో ఎట్టి వాగ్దానాలు చేసిదిలేదని చైనాప్రభుత్వం సోవియట్ ప్రభుత్వానికి తెల్పింది.

మొన్న బుధవారంనాడుమాత్రమే అవగాహనాపూర్వక అయ్యాక-చైనీయులు "వీఫుల్‌డెయిలీ" పత్రిక ఈ సవరణవల్ల సుముఖత్వం తెలియజేసింది. చర్చలు నడుస్తూ వున్నప్పుడే కనుక చైనా ఇలాంటిప్రకటనచేసి ఉంటే సోవియట్ యూనియన్ ఆ మార్పులను బలపరచేదే.

ఈ సందర్భంలో ఆఫ్రోఏషియా రాజ్యాలను బలపరచక పోవడానికి సోవియట్ యూనియన్ చైనా ప్రాతినిధ్యం నమస్యను ఒక "సాకు"గా చూపించటూ చైనీయులు ఆరోపణలు చేసిన దరిమిలా ఈ ప్రకటన వెలువడింది.

రష్యావైఖరిలో మార్పు

సమితిలో తాము అనుసరించిన వైఖరిని సవరించుకుంటూ, "భద్రతామండలిని, సమితి ఆర్థిక సాంఘిక మండలిని విస్తృత పరచేందుకు" కొత్తగా సమాలోచనలు ప్రారంభంకావాలని సోవియట్ యూనియన్ నేడు నిర్ణయిస్తే చేసింది.

టాస్ వార్తా సంస్థ ప్రచురించిన విదేశాంగశాఖ ప్రకటనలో ఈ ప్రతిపాదన ఉన్నది,

ఆఫ్రోఏషియా రాజ్యాలు కోరినట్లుగా ఈ సమితి సంస్థలను విస్తృత పరచాలంటే సమితి నిబంధనావళిని సవరించవలసి వస్తుందని చెప్పి సమితిలో సోవియట్ ప్రతినిధి నిర్ణయం ఆ ప్రతిపాదనను ప్రతిఘటించింది. సమితిలో ఇంతవరకూ ప్రవేశం పొందని చైనా; తన సభ్యత్వ హక్కులను గుర్తించనందే ఇలాంటి మార్పు జరగడాన్ని వ్యతిరేకిస్తున్నదని కూడా సోవియట్ ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

తరువాత చైనా సమీపశాఖలు ఒక ప్రకటన చేస్తూ, తన వైఖరిని సోవియట్ యూనియన్ తారుమారుచేసిందని ఆరోపించింది. సమితి సంస్థలలో ఆఫ్రోఏషియా రాజ్యాలకు ఇతోధిక పైన ప్రాతినిధ్యం ఉండాలని చైనా కోరుతోందని కూడా ఆ ప్రకటన తెలియజేసింది.

తటస్థరాజ్యాల మహాసభ ప్రతిపాదనను సమర్థిస్తూ భారతదేశం తటస్థరాజ్యాలను మోసపుచ్చడానికి ప్రయత్నిస్తోందని వాటన్నిటి ఏకాడో పోయిందని అందరికీ తెలుసు, అయినా కాదేదో తటస్థరాజ్యంగా నిగ్రహించుకోవాలని భారతదేశం అంటాలు పడుతోందని ఆయన అన్నారు.

* వర్గ ప్రకటనలు *

కావలెను

ఆంధ్రా యూనివర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు టెక్నాలజీ కాలో పనిచేయుటకు లెబొరేటరీ అసిస్టెంట్స్ ఉద్యోగములు 3-టికి జీతము స్కేలు రు. 80-3-104-4-120 మీద పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు లెబొరేటరీ అసిస్టెంట్‌గా పనిచేయుటకు కనీసము 7 సంవత్సరములనుండి 10 సంవత్సరములవరకు ఎలెక్ట్రికల్ వైరింగ్‌లోను, ఎలెక్ట్రికల్ యంత్రములందును, పనిముట్లు ఉపయోగించుటయందు అనుభవము కలవారుగా నుండవలెను. స్వతంత్రముగా పనిచేయుగలిగివుండవలెను.

2. డిస్ట్రిక్టులో లెబొరేటరీలో లెబొరేటరీ అసిస్టెంట్‌గా పనిచేయుటకు కనీసము 3 నుండి 5 సంవత్సరములవరకు పిట్టింగ్‌యందును, టర్నింగు పనులయందును, ఎయిర్ కంప్రెషర్ పనులయందును, స్టీము హీటర్స్, వెల్డింగ్ అండ్ ఎక్స్‌పాన్షన్ ఎక్సపెరిమెంటు యొక్క నివరములు తెలిసియుండవలెను.

3. హీట్ ట్రాన్స్‌ఫర్, ఫ్లూయిడ్ యంత్ర పామ్యములయందు లోపపు డ్రెస్సింగ్ అసిస్టెంట్‌గా పనిచేయుటకు క్రషర్స్, గ్రైండర్స్, లోపపు డ్రెస్సింగ్ యంత్రములతోను, హీట్ ట్రాన్స్‌ఫర్ యంత్రములతోను, ఫ్లూయిడ్ యంత్రములతోను, అనుభవము, మరియు టర్నింగ్ ఫిట్టింగ్ యితర ఇంజనీరింగ్ యంత్ర పామాములపనులయందు 3 నుండి 5 సంవత్సరములు అనుభవం కలవారుగా నుండవలెను.

అభ్యర్థులు ఇంటికుముందుగానే పనిచేసియున్న యెడల వారి దరఖాస్తులను వారి ఆఫీసర్లుద్వారా పంపవలెను.

అభ్యర్థులవారి స్వదస్తూరితో ఆంధ్రాయూనివర్సిటీ, రిజిస్ట్రార్, వాల్తేరు వారికి 28-12-1963 తేదిన లేక అంతకు ముందుగా దరఖాస్తులు పంపవలెను. ఇంటర్వ్యూకు పిలువబడు అభ్యర్థులు వారి సొంత ఖర్చులమీదనే వాల్తేరునందు హాజరుకావలెను.

(సం) కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తిరుపతిలోని ఎస్.వి.ఆర్.ఆర్. ఆసుపత్రికి, మిరియా వారి అనుబంధ ఆసుపత్రులకు తేది 1-4-64 నుంచి 31-3-65 వరకు ఒక సంవత్సరముపాటు కావలసిన ఆహారపదార్థములు, బియరపామ్ము సప్లయిచేసే నిమిత్తము సీల్డు టెండర్లు దాఖలు కోటులో ఎస్.వి. ఆర్.ఆర్. ఆసుపత్రి సూపరింటెండెంటుగారిచే ఆయన ఆఫీసులో తేది 6-1-1964 సోమవారము మ॥ 2 గంటలవరకు తీసికొనబడును. ఆసుపత్రికి కావలసిన ఆహారపదార్థములు ఎనిమిది గ్రూపులుగా విభజింపబడినవి. ప్రతిటెండర్ గ్రూపుకు టెండరు షరతులు కాపీలు, కావలసిన సామానుల షెడ్యూలు, రెండు టెండరు ఫారములు వగైరా పెట్టుకు రు. 5/- (ఐదు రూపాయలు) చెల్లించవలయును. సదరు రుసుం ప్రత్యేక చలానుద్వారా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచిలోనైనాగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమలో—XXIII మెడికల్ మిసిలేనియస్-హెడ్ క్రింద చెల్లించి, సదరు చలాను, టెండరు ఫారములుపొందుటకు దాఖలుచేసే దరఖాస్తుతో జతపరచి పంపవలెను. టెండరు ఫారములు ప్రతిపెట్టుకు రు. 0-10 నయాపైసలు పంపునపుడు మక్కువన్ను ఫారములపెట్టు సప్లయి తేసేముందు ఆసుపత్రిలో ఆఫీసువద్ద నగదుగా వసూలుచేయబడును.

తేది 1-10-63 గాని, తరువాతగాని తపాసీల్దారుగారినుండి పొందిన సెర్టిఫికేట్‌ను టెండరు ఫారములతో జతపరిచి పంపవలెను. ఆ సర్టిఫికేటు నకలుకాపీ ఏఓక్కగజెటెడ్ ఆఫీసరుచేతనయినను అటెస్టుచేయించి అయినను పంపవచ్చును. పేల్చుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఇన్‌కంటాక్సు వెరిఫికేషను సర్టిఫికేటు నిర్ణీతఫారములో తీసుకొని అవికూడ టెండరుఫారములతో జతపర్చవలెను.

ఎం. సీతారామస్వామి, ఎం. ఎస్.
సూపరింటెండెంటు,
ఎస్. వి. ఆర్. ఆర్. హాస్పిటల్,
తిరుపతి.

తూర్పు, ఆగ్నేయ రైల్వేలు

సీజన్ టిక్కెట్టుదార్లకందరకు ముఖ్య గమనిక

** ఇప్పుడు యేడాదైనను, వెంవారి లేక మూడునెలల సీజన్ టిక్కెట్లు కొనదలచినవారికి ఒక వెం గడవు లేక మూడునెలల గడవు టిక్కెట్లు లభించగలవు. టిక్కెట్టు వుపయోగము నకువచ్చే తేదీకి రెండు దినములు ముందుగానేకూడా యీ టిక్కెట్లు కొనవచ్చును.

** తేది 1-12-63 కి దరిమిలా జారీచేసిన వెంవరి టిక్కెట్లకు కాలవ్యవధి యివ్వబడదనియు, కాబట్టి కొత్త టిక్కెట్లు సకాలములో తీసికొనవలెననియు, ప్రజలకు జ్ఞప్తిచర్చడమైనది. కాని 1963 అక్టోబరులో జారీచేసిన మూడునెలల టిక్కెట్లకు మాత్రము, 1964 జనవరిలో మూడుదినములు గడువు యివ్వబడును.

** తేది 31-12-63 తో గడువుతీరే వెంవరి సీజన్ టిక్కెట్లుదార్లు, 1964 జనవరి టిక్కెట్టును 30-12-63 లేక 31-12-63 తేదిలలోనే కొనవలసినదిగా కోరడమైనది. ఇట్లు వారు చేసినయెడల, తమకు యితరులకు యెంతో శ్రమ తగ్గించగలరు. 1963 డిసెంబరునకు జారీచేయబడి, కాలవ్యవధి తీరిన వెంవరి టిక్కెట్టు, గేటువద్దనుండు టిక్కెట్టు కలెక్టరువద్ద డిపాజిటు చేయవలెను.

** తేది 31-12-63 వరకు గడువుగల 3 వెంల సీజన్ టిక్కెట్టుదార్లు, 1964 జనవరి నుండి తాము కొనవలసిన కొత్త సీజన్ టిక్కెట్లను 1-1-64 నుండి 3-1-64 తేదీల మధ్య తీసికొనవచ్చును. ఈ కొత్త సీజన్ టిక్కెట్ల లనలు ఖరీదులో డిపాజిట్టు మొత్తము వేసు, మిగతా మొత్తమే వసూలు చేయబడును. ఇతర సీజన్ టిక్కెట్టుదార్లకు త్రప కలుగకుండుటకై యీ మూడునెలల టిక్కెట్టుదార్లు తమ కొత్త టిక్కెట్లను ఆఖరుదినమున అనగా 3-1-64 తేదీనాటి నిలువ్వంతరవరకు తీసికొనవలెను.

** మూడునెలల టిక్కెట్టుదారులు కొత్త టిక్కెట్టు తీసికొనిన పక్షమున, తమ టిక్కెట్టు 1-1-64 తేదీకి మించకుండా దాఖలువర్చి, తమ డిపాజిట్టును వాపసు తీసికొనవచ్చును.

ఇంకా యేదైనా వివరములు కావలసినయెడల, సమీపమందలి స్టేషన్‌గుమాస్తాలను అడిగి తెలిసికొనవచ్చును.

ఈ కార్యములో ప్రజల సహకారము అధికంగా కోరబడుచున్నది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
ఆగ్నేయ రైల్వే.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
తూర్పు రైల్వే.

మొన్నటివరకు తాత్కాలిక గవర్నరుగా వ్యవహరించిన శ్రీ చంద్రారెడ్డి మచిలీపట్నం వెళ్ళినప్పుడు అక్కడ పట్టణ న్యాయవాది సంఘం సభ్యులను గవర్నరుకు పరిచయం చేశారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్, డిసెంబర్ 21: కేంద్ర పెట్రోలియం, కెమికల్సు మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ డిసెంబర్ 23 ఉదయం ఇక్కడికివచ్చి ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్లో ఆంధ్రప్రదేశ్ పైన్సు అకాడమీని ప్రారంభిస్తారు. సాయంత్రము సైదాబాద్, శాంతినగర్‌లో ప్రభుత్వ పైనారట్సు, శిల్పకళాశాలకు శంకుస్థాపన చేస్తారు.

* * *

కేరళ రవాణా, కార్మికశాఖలమంత్రి శ్రీ కె. టి. అచుతన్ నిన్న బెంగుళూరునుంచివచ్చారు. 23 న మద్రాస్ వెడతారు.

* * *

వాగార్జునకొండ మ్యూజియం మార్చి 15 వరకు మూసివేయ మన్నట్లు నేడుఇక్కడ ప్రకటించారు. కొండపైన నిర్మించిన ప్రదర్శనశాలలో పనులు అమర్చే నిమిత్తము మ్యూజియం మూసివేయబడింది.

* * *

25 మంది గూండాలు కర్రలు, తదితర ఆయుధాలతో పెరూరు గ్రామంలో శ్రీ పురుషోత్తమరెడ్డిగారి సిలాల్లోని వ్యవసాయ కూలీలపైబడి బలవంతముగా 20 టన్నుల ధాన్యాన్ని తీసుకొనిపోయినట్లు నల్గొండనుండి అందిన వర్తమానము ద్వారా తెలుస్తోంది. సమాచారం తెలియగానే స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

* * *

ఆరునెలల శిక్షణ పూర్తి అయిన హోంగార్డుల (స్త్రీలతోసహా) సమ్మేళనము 23 వ తేదీ ఉదయం 7 గంటలకు ఫతెమైదానములో జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ తూనికలు, కొలమానాల (అమలు) చట్టం 7,30 వ సెక్షన్లను ఉల్లంఘించినందుకు మార్యాపేట మాంసం మార్కెట్టులోని ఒక మాంసం వర్తకునిపై మార్యాపేట తూనికలు, కొలమానాల శాఖాధికారి వేరాలపనిచేశారు. ఆ వర్తకుడు ప్రామాణికంకాని తూనికలను ఉపయోగించినట్లు, తూకానికి వాడేందుకై రాళ్లను తన వద్ద వుంచుకున్నట్లు ఆరోపించబడింది.

మార్యాపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు నేర విచారణ జరిపి నందితునికి రూ. 15 ల జరిమానా విధించారు.

లఘుపరిశ్రమల అభివృద్ధికి సిఫార్సులు

న్యూఢిల్లీ, డిశంబర్ 20: లఘువరిశ్రమలజాతీయకార్యక్రమానికి పూర్తిగాసహాయపడాలంటే అవి ఆధునిక సాంకేతిక పద్ధతులను సామర్థ్య వంతమైన నిర్వహణావిధానా లను అనుసరించి స్వయం ఆధార, స్వయం పోషక శక్తిని సంపాదించుకోవటానికి కృషి చేయాలని కేంద్ర ఎక్సైజు పునర్వ్యవస్థీకరణ సంఘం చేసిన సిఫార్సును భారత ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

లఘువరిశ్రమలు సువ్యవస్థిత పరిశ్రమలో చేరినవిగా ఉండాలని, అది వాటితో పోటీచేయరాదని సంఘం లఘు పరిశ్రమలను వాటితో ముడిపెట్టిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించలేదు.

సంఘం సిఫార్సులను, వాటిపై ప్రభుత్వ నిర్ణయాలను సంబంధించిన తాత్కాలిక ప్రతిపాదనలను తెల్పుతూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభకు సమర్పించారు.

ఈ సంఘాన్ని 1960 నవంబరులో శ్రీ ఏ. కె. చందా అధ్యక్షతన నియమించారు.

లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించే నేరస్థుల విచారణ, వారికి విధించే జరిమానాల గరిష్ట పరిమితికి సంబంధించి సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

ఒకే ఫ్యాక్టరీలో జరిగే అన్ని ఉత్పత్తి కార్యకలాపాలకు బహుళ ప్రయోజనమైన ఒక్కొక్క లైసెన్సునుజారీచేయాలనే సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది.

ప్రభుత్వం ప్రతిపాదించిన సిఫార్సులలో కేంద్ర రిసెర్చ్ మండలి ప్రభుత్వశాఖగా ఉండరాదనే సిఫార్సు, తక్కిన డైరెక్టర్ల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించటం వంటి సిఫార్సులు ఉన్నాయి.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు

శాఖ, నెల్లూరు.

పని పేరు: బొగ్గేరుకు అడ్డముగా, ఆత్మకూరు సమీపాన ఆరంభమున ఆనకట్ట నిర్మించుట ఆత్మకూరు తాలూకా—నెల్లూరుజిల్లా.

సూపరింటెండింగు యింజనీరు గారి ఆఫీసులో తే. 10-1-64 దిన సాయంత్రము 3-టు. ఫారములో సీల్డు టెండర్లు 'ఎ' క్లాసు కంట్రాక్టర్లవద్దనుండి తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 51-00

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది: 31-12-63.

టెండరు ధరావతు రుసుము: రు. 20,000

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

నియోజకవర్గం నిర్ణాయక సంఘం

కొంతపని పూర్తి: లోక్‌సభలో మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబరు 20: నియోజకవర్గ నిర్ణాయకసంఘం తన పనిలో మొదటి భాగాన్ని పూర్తి చేసిందని, అనగా లోక్‌సభ స్థానాలలో ప్రతి రాష్ట్రానికి కేటాయించవలసిన స్థానాలు, రాష్ట్ర శాసనసభ స్థానాల సంఖ్య, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు కేటాయించవలసిన స్థానాల సంఖ్యను నిర్ణయించిందని న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ బి. మిశ్రా నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు.

సంఘం మధ్యప్రదేశ్, కేరళకు సంబంధించిన తన ప్రతిపాదనను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, మైసూరు, పాండిచ్చేరిలకు సంబంధించిన తాత్కాలిక ప్రతిపాదనలను గూర్చి ఆ ప్రాంతాల అనుబంధ సభ్యుల బృందాలతో చర్చించటం దాదాపు పూర్తి అయింది. మిగతా రాష్ట్రాల విషయంలో ప్రాథమిక పనులు జరుగుతున్నాయి.

కేరళ ఎన్నికలు

కేరళ మధ్యంతరఎన్నికలను వాయిదా వేసిన నట్లు వచ్చిన వార్తలు ఎంతవరకు నిజమన్న శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

అటువంటి ప్రతిపాదనేమీలేదని శ్రీ మిశ్రా జవాబిచ్చారు.

పీపుల్స్ డెయిలీ నిశితవిమర్శ

పెకింగ్, డిశం 20: తమ సన్నద్ధ నౌకాదళం కార్యకలాపాలను హిందూ మహాసముద్రంలోకి విస్తరింపజేయాలని అమెరికా చేసుకున్న నిర్ణయాన్ని చైనా కమ్యూనిస్టు వార్తాపత్రిక పీపుల్స్ డెయిలీ నేడు నిశితంగా విమర్శించింది.

అమెరికా ఎత్తుగడను "ఆమోదించినట్లుగా కనిపిస్తున్న" భారతదేశాన్నికూడా ఈ పత్రిక తీవ్రంగా విమర్శించింది. అమెరికా సామ్రాజ్యవాదులతో భారతదేశం లాలూచీ పడినదనాకి ఇది మరొక నిదర్శనమని పేర్కొన్నది.

పాటిల్‌కు కాంగ్రెస్ కార్యదర్శి పదవి!

బొంబాయి, డిశంబర్ 19: కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించగానే కాంగ్రెసు వర్గాన్ను తాను ఏవిధంగా దిద్దదలచిందీ వివరిస్తూ శ్రీ కె. కామరాజ్, శ్రీ ఎస్. కె. పాటిల్‌కు ఒకలేఖ వ్రాశారు.

కాంగ్రెసుకు ముగ్గురు ప్రధాన కార్యదర్శులను ఏర్పాటు చేయాలని శ్రీ కామరాజ్ అనుకుంటున్నారని తెలుస్తున్నది. ఇందుకు ఆయన ఆలోచిస్తున్న వ్యక్తులు శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ బి. పట్టాయక్, శ్రీ కె. డి. మాలవీయా అని గూడా తెలియవస్తున్నది.

తమ ప్రతిపాదన ఆమోదింపబడుతుందో, లేదో తెలియనుదున్నా శ్రీ పాటిల్ కార్యదర్శి బాధ్యతను స్వీకరించటానికి అంగీకరిస్తారని ఆయన సన్నిహితుల్ద్వారా తెలుస్తున్నది. అయితే శ్రీ పట్టాయక్, శ్రీ మాలవీయాలు ఇద్దరు మాత్రమే కార్యదర్శి పదవులను స్వీకరించటం ఆయనకు ఎక్కువ యిష్టమని తెలుస్తున్నది. (ఐ. పి. ఐ.)

తమిళంలో కామరాజ్ కాంగ్రెస్ అధ్యక్షోపన్యాసం

న్యూఢిల్లీ, డిశంబరు 19: రానున్న భువనేశ్వర్ సమావేశంలో కాంగ్రెసు చరిత్రలో తొలిసారిగా అధ్యక్షోపన్యాసం ప్రాంతీయ భాషలో—తమిళంలో యివ్వబడుతుంది. హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఉపన్యాసాన్ని తర్జుమా చేయిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్ అధ్యక్షోపన్యాసం యివ్వనున్నారు. కాంగ్రెసునుగూర్చి జనసమూహాలకు తెలియజేయటానికి ప్రజల సమస్యలు, భావాలను కాంగ్రెసుదృష్టికి తేవటానికి ప్రాంతీయ భాషను వినియోగించటం అవసరమని ఆయన భావిస్తున్నారు. సమాజంలోని క్రిందివర్గాలవారికి సత్వరం ప్రయోజనాలను కల్గించేట్టి చర్యలను సామ్యవాదాన్ని కోరుతూ ఆయన అధ్యక్షోపన్యాసంలో విజ్ఞప్తి చేయనున్నారు. ఇంగ్లీషు చదువుకున్నవారిని పిలువబడేవర్గం; ధనిక పెట్టుబడిదార్లను ఆయన ఘాటుగా విమర్శించనున్నారు. ప్రజలతో సంబంధాలను ఉంచుకునే కార్యక్రమ భాగంగా ప్రముఖ కాంగ్రెసు నాయకులు గ్రామీణ ప్రాంతాలలో పాదయాత్ర చేయాలనికూడా శ్రీ కామరాజ్ ప్రతిపాదన చేయగలరు. (ఐ. పి. ఐ.)

మద్రాసులో సంగీత విద్యత్ సదస్సు

22- 23 తేదీలలో ఏర్పాటయ్యే కచేరీలు

మద్రాసు, డిసెంబరు 21: మద్రాసు సంగీత అకాడమీ ఆధ్వర్యాన జరుగుతున్న 37 వ సంగీత విద్వత్ సదస్సును పురస్కరించుకుని అకాడమీ నూతన సభామందిరంలో (రాయపేట) 22, 23 తేదీలలో దిగువ విద్వాంసులు సంగీత కచేరీలు చేస్తారు.

22 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు రాజా లక్ష్మీనారాయణన్ (గాత్రం), బాలం గోపాలరత్నం (వయొలిన్), ఎ. జయలక్ష్మి (మృదంగం); మధ్యాహ్నం 3-30 గంటలకు: చిత్తూరు వెంకటేశన్ (ఫ్లూట్) కుంభకోణం కృష్ణస్వామి (వయొలిన్), అల్లిపీర్ రాఘవన్ (మృదంగం); సాయంత్రం 5-30 గంటలకు; సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ (గాత్రం), టి. ఎస్. కృష్ణన్ (వయొలిన్), వెల్లూర్ రామభద్రన్ (మృదంగం) కె. నారాయణస్వామి (ఘటం); రాత్రి 9 గంటలకు: టి. కె. గోవిందరావు (గాత్రం), చంద్రశేఖరన్ (వయొలిన్), డపేంద్ర (మృదంగం).

23 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు తాణికుడి అయ్యస్వామి (గాత్రం), నూరి శ్రీనివాస శర్మ (వయొలిన్), రాధాకృష్ణన్ (మృదంగం); మధ్యాహ్నం 3-30 గంటలకు రాజలక్ష్మి జగనారాయణన్ (గాత్రం), ఆర్. కమల (వయొలిన్), కనకాంబుజం (మృదంగం సాయంత్రం 5-30 గంటలకు: జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), లాల్‌గుడి జయరామన్ (వయొలిన్). పాలఘాట్ మణిఅయ్యర్ (మృదంగం), స్వామి పాదమిళ్లై (కంజీరా); రాత్రి 9 గంటలకు: టి. విశ్వనాథన్ (ఫ్లూట్) వి. నాగరాజన్ (వయొలిన్). థామనాడ్ రామన్ (మృదంగం), [illegible] (కంజీరా).

శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ:

ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

తిరుపతి, డిశంబరు 21: 1963 నవంబర్-డిశంబర్ మాసాలలో జరిపిన ఎం. బి. బి. ఎస్, డిగ్రీ పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఫస్ట్ ఎం. బి. బి. ఎస్.

పార్టు II (పాత నిబంధనలు)— అనాటమి, ఫిజియాలజీ:

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 99 100 8 నుండి 10 12 13 17 నుండి 19 45 మరియు 147.

అనాటమీలో ఉత్తీర్ణులు: 107 20 నుండి 25 50 మరియు 151.

ఫిజియాలజీ: 101 03 26 నుండి 30 32 నుండి 38 40 41 43 44 52 మరియు 154.

సెకండ్ ఎం. బి. బి. ఎస్.

పార్టు I: 155 57 నుండి 64 66 నుండి 70 73 75 నుండి 80 82 83 85 నుండి 87 89 నుండి 92 95 నుండి 200.

పార్టు I:

ప్రథమశ్రేణి: లేరు

ద్వితీయశ్రేణి: 201 03 04 06 07 09 నుండి 12 14 16 నుండి 18 21 నుండి 23 మరియు 25 నుండి 229.

ఫారెన్సిక్ మెడిసిన్, టాక్సికాలజీమాత్రం: 202 08 13 20 31 మరియు 34 నుండి 239.

హిస్టాలజీ, బ్యాక్టీరియాలజీ: 231 33 40 మరియు 241.

ఫైనల్ ఎం. బి. బి. ఎస్.

పార్టు I

పూర్తి పరీక్షలో: 243 44 47 నుండి 59 62 నుండి 66 మరియు 68 నుండి 273.

ఆప్తమాలజి, ఇ. ఎన్. టి. జబ్బులు: 274 మాత్రము.

సోషియల్, ప్రివెంటివ్ మెడిసిన్: 246 61 67 మరియు 75.

పార్టు II

పూర్తి పరీక్షలో: 276 మరియు 277.

మెడిసిన్‌లో మాత్రం: 273 78 మరియు 81 నుండి 85.

సర్జరీలో మాత్రం: 247 మరియు 278 నుండి 280.

అబ్స్టెట్రిక్స్, గైనెకాలజీ: 247 80 మరియు 87 నుండి 90.

[illegible] కాలేజీకు,

ఉస్మానియా యూనివర్సిటీ గ్రౌండ్‌పక్కన ఉన్నదిగా ఇంటి హక్కుదారు పైజూలు, ఉస్మానియా యూనివర్సిటీ కాలేజు 232 పరుగులు చేసింది.

సర్ జాక్‌హాబ్స్ మృతి

ఇంగ్లండ్ ప్రముఖ టెస్ట్ క్రికెట్

లండన్ (దక్షిణ ఇంగ్లండ్), డిశంబర్ 21: ఇంగ్లండ్‌యొక్క మేటి టెస్ట్ క్రికెటర్లలో, ఒకరైన సర్ జాక్‌హాబ్స్ నేడిక్కడ మరణించారు. ఆయన వయస్సు 81 సంవత్సరాలు.

సర్ జాక్, ప్రపంచంలోని అత్యుత్తమ డిపెనింగ్ బాట్స్‌మెన్‌లలో ఒకరుగా పరిగణింపబడుతూ వచ్చారు. ఆయన కొంతకాలంగా తీవ్రంగా వ్యాధిగ్రస్తులైవుంటూ నేడు మరణించారు.

ఆంధ్ర ఉప ప్రాంతీయ అంతర కేంద్రాల పోటీలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 20: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సేనాని బ్రిగేడియర్ జి. ఎం. సలూజా, రేపు 17 సాయంత్రం, సికింద్రాబాద్‌లోని ఏ. ఓ. సి. సెంటర్ స్పోర్ట్స్ స్టేడియంవద్ద అంతర కేంద్రాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఒలింపిక్ నంచదయాన్ని అనుసరించి సీనియర్ అథ్లెటిక్ ను లేదా కమల్‌రావ్ ప్రమాణం స్వీకరించారు.

అంతకుముందు జరిగిన మరాథన్ కార్యక్రమంలో ఎస్. కె. బాలకృష్ణన్ (ఏ. ఓ. సి. సెంటర్) 2 గంటల 30 నిముషాల 21.5 సెకండ్లలో ప్రథమములుగా వచ్చారు. గత మార్చిలో ఢిల్లీలో జరిగిన అఖిలభారత క్రీడలలో తాను స్వయంగాస్థాపించిన ఆసియా రికార్డులో బాలకృష్ణన్ యివ్వాడు 1 నిముషము 25.9 సెకండ్లు తగ్గించారు.

కలకత్తా, డిసెంబర్ 21: ఇటీవలవరకు చైనాలో భారత ప్రతినిధిగా వున్న డా. పి. కె. బెనర్జీ ఇవాళ హాంకాంగ్‌నుంచి విమానంలో ఇక్కడికివచ్చారు.

డా. బెనర్జీని అమెరికాలోని భారతరాయబారి కార్యాలయంలో మంత్రి హోదాలో నియమించారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ:

ఎం. బి. బి. ఎస. ఫలితాలు

తిరుపతి, డిశంబరు 21: 1963 నవంబర్-డిశంబర్ మాసాలలో జరిపిన ఎం. బి. బి. ఎస్, డిగ్రీ పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఫస్ట్ ఎం. బి. బి. ఎస్.

పార్టు II (పాత నిబంధనలు)— అనాటమి, ఫిజియాలజీ:

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 99 100 8 నుండి 10 12 13 17 నుండి 19 45 మరియు 147.

అనాటమీలో ఉత్తీర్ణులు: 107 20 నుండి 25 50 మరియు 151.

ఫిజియాలజి: 101 03 26 నుండి 30 32 నుండి 38 40 41 43 44 52 మరియు 154.

సెకండ్ ఎం. బి. బి. ఎస్.

పార్టు I: 155 57 నుండి 64 66 నుండి 70 73 75 నుండి 80 82 83 85 నుండి 87 89 నుండి 92 95 నుండి 200.

పార్టు I:

ప్రథమశ్రేణి: లేరు

ద్వితీయశ్రేణి: 201 03 04 06 07 09 నుండి 12 14 16 నుండి 18 21 నుండి 23 మరియు 25 నుండి 229.

ఫారెన్సిక్ మెడిసిన్, టాక్సికాలజీమాత్రం: 202 08 13 20 31 మరియు 34 నుండి 239.

హిస్టాలజి, బ్యాక్టీరియాలజి: 231 33 40 మరియు 241.

ఫైనల్ ఎం. బి. బి. ఎస్.

పార్టు I

పూర్తి పరీక్షలో: 243 44 47 నుండి 59 62 నుండి 66 మరియు 68 నుండి 273.

ఆప్తమాలజి, ఇ. ఎన్. టి. జబ్బులు: 274 మాత్రము.

సోషియల్, ప్రివెంటివ్ మెడిసిన్: 246 61 67 మరియు 75.

పార్టు II

పూర్తి పరీక్షలో: 276 మరియు 277.

మెడిసిన్‌లో మాత్రం: 273 78 మరియు 81 నుండి 85.

సర్జరీలో మాత్రం: 247 మరియు 278 నుండి 280.

అబ్స్టెట్రిక్స్, గైనెకాలజీ: 247 80 మరియు 87 నుండి 90.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, డిసెంబరు 24

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 [illegible] ముక్తావళి: 7-15 [illegible] 7-20 [illegible] (హిందీ) 7-30 సుగమ సంగీతం 7-45, [illegible] 7-45 [illegible] మంజరి 8-15 [illegible].

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలు 12-10 ఉన్నత పాఠశాలలు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 జంత్ర సమ్మేళనం 1-40 హిం. వా. 2-00 బి వెలె 2-10 ఉ. వా. 2-20 బి వెలె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వస్తుతాంతం 6-20 సుగంధగీ 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి వెలె 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 ఆం. కార్యక్రమం 10-00 బి వెలె 10-35 బి వెలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీటర్లు (930 కిలోసై)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వెలె 7-45 ప్రసార సమాప్తి.

(60.02 మీటర్లు)

8-00 హైదరాబాద్ ఎ వెలె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వెలె 12-10 వాద్య కదంబం 12-30 ఎవెలె 2-00 వాతావరణ సూచన:

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వెలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 రేడియో వార్తా వాహిని 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తివాణి నృత్యభాన్: 8-30 ఎవెలె

మ॥ 11-[illegible] 7-30 ఉన్నత పాఠశాలలు (ఉర్దూ రిలే) 12-10 [illegible] 12-20 [illegible] కుం కార్యక్రమము [illegible] 1-00 వనితావాణి 1-30 1-40 హి. వా. 2-00 వా[illegible]

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు [illegible] 6-15 [illegible] (ప్రాయోజిత రేడియోగ్రామ్) 7-15 రేడియో [illegible] 7-30 (మద్రాస్ నుండి రిలే) 8-[illegible] 9-15 ఆం. కార్యక్రమం [illegible] సంగీతం 9-30 (మద్రాస్ నుండి రిలే) 10-35 (మద్రాస్ నుండి రిలే) 11-00 [illegible] ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాంతీయ 7-00 లలితాభక్తి 7-05 వాద్య సంగీతం 7-10 నేటికార్యక్రమవివరణ 7-15 త. వా. 7-30 ఇళైవణ్ణం 7-45 వార్తావాహిని (తమిళం) 7-55 వీణా సంగీతం 8-00 మధురగీతం.

మ॥ 1-00 మాదర్ విస్పి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 త. వా.

సా॥ 5-30 శ్యామలా ఆర్. రత్నం 6-05 ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 కెయిది కుడ్యగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 బి వెలె 8-55 వీణా సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు (హిందీ) 9-30 సంగీతోత్సవం 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వెలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వెలె.

(211.3,

ఆంధ్రపత్రిక - సమస్య: సంజీవరెడ్డి

మద్యనిషేధం మొరార్జీ తీవ్రవిమర్శ

సమస్య కారాదని మాజీ ఆర్థికమంత్రి సలహా

హైదరాబాద్, డిసెంబరు 21:

ఆంధ్రమద్యనిషేధ కార్యకర్తల ద్వితీయ మహాసభను ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలను భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిశితముగా విచారించారు.

సభకు అధ్యక్షతవహించిన ప్రాత్రపతి వేంకటాచలము శ్రీ సంజీవరెడ్డి వెల్లడించిన అభిప్రాయాలను ప్రస్తావించి శ్రీ మొరార్జీ దేశాయ్ "మద్య నిషేధాన్ని అమలుచేయలేక పోతున్నామని ముఖ్యమంత్రి చెప్పవలసి వచ్చినప్పుడు రాజ్యం ఎందుకు చేయాలన్నదని ప్రశ్నించారు.

శ్రీ మొరార్జీ ఇంకా ఇలా అన్నారు: "తెలంగాణాలో మద్యనిషేధము ప్రవేశపెట్టడములో చిక్కులున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణా లేదని ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగముకాదా? దాని ఎదాయాన్నిలుపుట్టి వ్యయము జరగలా? ఆ బాధ్యత మొత్తము ఆంధ్రప్రదేశ్‌ది కాదా?

'మద్య నిషేధాన్ని అమలు పరచవలసిన ప్రభుత్వశాఖల కార్యదర్శులే త్రాగుతున్నారని శ్రీ సంజీవరెడ్డి ఉటంకించారు. ఇది మరీ విడ్డూరము. ఎల్లాంటికార్యదర్శిని మీరు తొలగించలేరా? లేదా అల్లాచేయకపోయినప్పుడు మీరే తొలగిపోవాలి. తన విధానాలను అమలు పరచలేని నాయకత్వము ఎందుకు? గాంధీగారు బ్రతికివుంటే ఇప్పుడు ఏమి చేసేవారో నని శ్రీ సంజీవరెడ్డి సందేహం వెలిబుచ్చారు. గాంధీగారు బ్రతికివుంటే మీ గుమ్మం ముందు విరసవ్రతము చేసేవారు అని నా సందేహము'.

శ్రీ మొరార్జీ మాటలకు సభలోవున్న వెయ్యిమంది ప్రతినిధులు, మరో వెయ్యిమంది ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు.

ప్రతినిధులు ప్రకాశం హాల్లో సమావేశమై తీర్మానాలను, నివేదికలను రూపొందించడానికి వివిధ సంఘాలుగా, బృందాలుగా విర్పడ్డారు. శ్రీ మొరార్జీదేశాయి కూడా సమావేశానికి హాజరయ్యారు.

వివిధ రాష్ట్రాలలో ముఖ్యంగా గుజరాత్, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా)లో 'నిషేజండ్' కార్యక్రమాలకు సంబంధించిన సమావేశములో అనేకమంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ రంగారెడ్డి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మద్యనిషేధముగూర్చి ప్రస్తావించి మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతము కాంగ్రెసు అధ్యక్షులుగావున్న శ్రీ డి. సంజీవయ్య పాలు సుబ్రహ్మణ్యంకు ప్రవేశ లభించి తెలంగాణాలో క్రమ క్రమంగా మద్యనిషేధము అమలుజరపాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు అందుకు ప్రాథమిక చర్యగా నిషేధ ప్రాంతమును మూడుమైళ్ళనుండి 10 మైళ్ళకు విస్తరించాలని నిశ్చయించినట్లు" వ్రాసివున్నారని చెప్పారు.

మద్యనిషేధ శాఖలో లోపమునలన, అమలు జరుపుటలో వారి అయిష్టతవలన స్వచ్ఛంద సేవకులు ముందుకు రావడములేదని, మద్య నిషేధ కార్యక్రమమును స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని ఆయన అన్నారు.

మద్యనిషేధమునకు సంబంధించి తమ ప్రభుత్వనిధానములో మార్పు వుండవచ్చునంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రకటనలు చేగు మద్యనిషేధ కార్యకర్తల విమర్శకు గురి అయాయి.

మహారాష్ట్ర ప్రతినిధి శ్రీ ముకుందరావు దేశపాండే ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకముగా సత్యాగ్రహమువరకు వెళ్ళారు.

మద్యనిషేధ మాజీ ఉపమంత్రి శ్రీ మనూభాయ్ పటేల్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు మద్యనిషేధము విషయంలో చిక్కులు కన్పిస్తున్నా రన్నారు.

మాజీమంత్రి శ్రీ వి. ఎస్. నరసింహరాష్ట్రం పరిహద్దులో వదిమైళ్ళ దూరమును నిషేధప్రాంతము చేసే ప్రతిపాదనను అమలు జరపాలన్నారు.

నికిల్ అణాలు దమ్మిడీలు

64 జనవరి నుంచీ చెల్లవు

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: రాగి కలిపిన నికిల్ అణాలు, రాగి రెండుదమ్మిడీలు, కంచు దమ్మిడీలు 64 జనవరి 1 నుంచీ చలామణీ కాకుండాపోతవని ఇవాళ అధికారప్రకటన అయింది. 64 జూన్ 30 వరకూ రిజర్వుబ్యాంకు కార్యాలయాలలో, రిజర్వుబ్యాంకు ఏజెన్సీలుగా పని చేసే బ్యాంకులలోను, ట్రెజరీ, సబ్‌ట్రెజరీలలోనూ బాకీల చెల్లింపుక్రింద లేదా నాణెం మార్చుకొనేందుకు వీనుకుంటారు. రైల్వే స్టేషన్లు టెలిగ్రాఫ్ కార్యాలయాలలోనూ తీసుకుంటారు,

ఆ తరువాత కూడా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు, న్యూఢిల్లీ, నాగపూరు, రిజర్వుబ్యాంకులలో తీసుకుంటారు.

మద్యనిషేధం తెలంగాణాలో ప్రస్తుతం సాధ్యమయ్యేదికాదు

ఆదాయంలో లోటుపూడేదారి కన్పించాలని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అభిప్రాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 21: "మద్యనిషేధం విషయంలో మనము జాగ్రత్తగా ముందడుగువేద్దాం. వెనుకంజ మటుకు వేయవద్దు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ సాయంత్రం గాంధీభవన్‌లో అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి సమావేశానికి మద్యప్రతినిధులకు హృదయపూర్వకమైన స్వాగతం ముఖ్యమైన ఉత్తర, దక్షిణ భారతలకు మధ్యనున్న హైదరాబాద్‌కు భారతప్రభుత్వ కార్యాలయాలు గూడా కొన్ని రాగలవని ఆశిస్తున్నామన్నారు. ఇది మధ్యగా వున్నందుకు ఉత్తరాది వారే సౌకర్యాలుగాని, దక్షిణాదివారికి సౌకర్యాలుగాని లేకుండా పోతున్నాయి. డి. యం. కె. వంటి సంస్థలు లేకుండ ఇటువంటి సంఘటన జరుగుతాందేమోనని కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నారుగాని తమమటుకు అల్లా అనుకోవడము లేదని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ త్రాగుడు చెడు అలవాటే సందేహం అంతా అంగీకరించారని, తాము చిన్నప్పటినుండి త్రాగుడు పోవాలని నమ్మినవారమని, మద్యనిషేధము ఉద్యమముగా ముందుకు సాగకపోవడానికి కారణము కాంగ్రెసువాదులలో అందుకొంత విశ్వాసము సడలటమే కారణమన్నారు. తమ గ్రామంలో చిన్నప్పుడు స్వచ్ఛంద మద్యనిషేధము అమలు జరిగిందనీ, దీనికి గాంధీగారి బోధ, తమ గురువులు శ్రీ పప్పూరు రామాచార్యులుగారి ప్రోత్సాహము, తమ తండ్రిగారి దీక్ష కారణమన్నారు. సంఘంలో ఇది చెప్పే అలవాటు అయినా ఈ చట్టము సంపూర్ణముగా విజయము పొందలేదని, గ్రామాల్లో తమ కుటుంబముకోసము ఇతర కుటుంబాలకు బ్రాందీసారా అందజేసే కొందరు గ్రామ రౌడీలు వుండటమే కారణమన్నారు.

తెలంగాణాలో మద్యనిషేధము పెట్టమని స్వాగతోపన్యాసములో చెప్పారని, అమలు చేయడానికి తమకు ఆటంకములేదుగాని తెలంగాణా ప్రాంతీయ సంఘంవారే ఆదాయం దెబ్బతింటుందని వద్దంటున్నారని, ప్రణాళిక సంఘం వారుగాని, ఆంధ్ర ప్రాంతమునుండిగాని ఈ లోటుపూడ్చే ఆదాయము చూపితే తప్ప అది అమలుజేయ ఇష్టత్లో అవకాశము కనిపించడములేదని ముఖ్యమంత్రి అన్నారు. శాసనసభా కాంగ్రెసు పక్షములో తమకు గౌరవమానులైన సభ్యులు చాలామంది మద్యనిషేధాన్ని తీసివేయమని సంతకాలుపెట్టి ఒక విజ్ఞప్తిని ఇచ్చారని అది కూడదని తాము చెప్పినక వారు ఆ పుస్తకమాన్ని విరమించారని అంతకాలం సంతతి అంత సునిశితముగా త్రోసివేసే విషయంగాదని అన్నారు. శ్రీ మన్నారాయణ్ వంటి కొందరు మాత్రము మద్యనిషేధము అని ఉజ్జ్వలముగా కృషి చేస్తున్నారుగాని కాంగ్రెసు వారిలో దీనియందు విశ్వాసము లగ్నిట్టు కనిపిస్తోందన్నారు.

కాంగ్రెసు అధిష్టానవర్గము ఏదాదిలోగా అన్ని రాష్ట్రాలు మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని తీర్మానిస్తే ఏ ముఖ్యమంత్రిగాని, ఏ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగాని వ్యతిరేకించలేడు. హైదరాబాద్‌వంటి, ధూల్‌పేట వంటి చోట మద్యనిషేధము లేకపోయినా దొంగసారా వందే వందలకొద్దీ పట్టుకుంటాలు పున్నవి. నులభముగా పట్టుచేసుకుందామనే ఆశే దీనికి కారణము. సర్వేక్షణ సాయుధదళముపెట్టి వ చేసినరోజున పట్టుకోవచ్చు పట్టుకున్నాము. అది నిరోధించాలంటే ఎప్పుడూ దానిని అక్కడ వుంచాలి.

'కేరళలో చేపలు కల్లు వ్రజల ఆహారమని ఆ ముఖ్యమంత్రి జాతియాభివృద్ధిమండలిలో చెప్పారు. నీరా దుకాణాల్లో కల్లు అమ్ముతున్నారని, బెల్లం చేసే సంఘాలుగూడా బెల్లమే చేయడములేదని ఆరోపణలు వున్నవి. రోజుకు 8 లక్షలు అయినా సంపాదించుకోలేని జనభా నూటికి 50 మంది వుండే దేశములో ఆదాయాన్ని కల్లుత్రాగడానికి వీలుగా దుకాణాలు వుంచడము సబబుగాదు. మద్యనిషేధం అవశ్యము వుండితీరవలసిందే. నాకు దీనిలో చెత్తిరముగా విశ్వాసములో చెప్పడము లేదు. ఆ కమ్మ వ కారణాలవల్లనే అనసరమని గట్టిగా చెబుతున్నాను"

అవినీతి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

లోక్‌సభలో అన్నిపక్షాల సభ్యుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21: పరిపాలనా వ్యవస్థలోనూ, రాజకీయరంగంలోనూ అవినీతిని నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనటం అవసరమని నేడు లోక్‌సభలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా అంగీకరించారు.

అవినీతి నిర్మూలనకు తీసుకొనదగు చర్యలను గూర్చి జరిగిన చర్చలో పాల్గొన్న ముగ్గురు సభ్యులూ (ఒక కాంగ్రెసుసభ్యుడు సహా) మంత్రులు వచ్చే అరోపణలను కూడా వివరించాలంటే తప్ప విధాన సంఘం విజయవంతం కాజాలదని వాదించారు. చర్చ ఇంకా పూర్తికాలేదు.

మంత్రులు, రాజకీయవాదులు ఎన్నికలలో నామినేషన్ పత్రాలు దాఖలుచేసుకుముందు తమ ఆస్తిపాస్తులను ప్రకటించుకునేట్లు చెయ్యాలనీ, అవసరమైతే ఇందునిమిత్తం రాజ్యాంగాన్ని సవరించాలనీ చర్చను ప్రారంభించిన శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (స్వతంత్ర సభ్యుడు), శ్రీమాన్‌సింగ్ పటేల్ (కాంగ్రెస్) సూచించారు.

దేశంలో "అంబుడ్స్‌మాన్" వ్యవస్థను ఏర్పాటుచెయ్యాలని కూడా శ్రీ శాస్త్రి వాదించారు.

సోషలిస్టు పార్టీకు చెందిన రామ్ మనోహర్ లోహియా మాట్లాడుతూ, అవినీతికి పాల్పడినట్లు అనుమానించబడిన వ్యక్తులను రెండుసార్లు హెచ్చరించిన తరువాత అరెస్టుచేసే అధికారం విధాన సంఘానికి ఉండాలని సూచించారు.

దేశంలో అవినీతి, మోసం ప్రబలడానికి ఆర్థిక వ్యత్యాసాలను కూడా ఒక కారణంగా చెప్పవచ్చునని, ఈ తరేన్నతిని బాగుపరచడానికి చర్య తీసుకోవాలని ఆయన అన్నారు.

నీఫా అధికార్లహత్య కేసు; ఖైదీలపరారీ

ఒక్కరిని మినహామళ్ళీ అరెసుచేసినట్టు నెహ్రూ

న్యూఢిల్లీ, డిశంబరు 21: గత నవంబరు 24 వ తేదీన అస్సాం రైఫిల్స్‌దళం నిర్బంధ శిబిరం నుండి కొంతమంది ఖైదీలు తప్పించుకుని పారిపోయిన విషయమై ప్రస్తావిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అది నీఫా అధికారుల హత్య సందర్భంలో శిక్షపడకుండా తప్పించుకోవటానికి వారు నిస్సహాయులే చేసిన యత్నమని నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

మే తొలో 12 మంది నీఫా అధికారులు హత్యచేయబడ్డారు. తప్పించుకుని పారిపోయిన 13 మంది ఖైదీలలో 12 మందిని మళ్ళా అరెస్టు చేసినట్టు శ్రీ నెహ్రూ శ్రీ స్వెల్ ప్రశ్నకు జవాబిచ్చారు.

అధికారుల హత్యకు కారకులైన 41 మంది నేరస్థులను అరెస్టు చేశామని వారిలో కొందరు స్వయంగా స్వాధీనం అయ్యారని ప్రధాని తెల్పారు. దర్యాప్తు అనంతరం 25 మందిపై కేసులు పెట్టారు. మిగతా వారిని విడుదల చేశారు. కేసులు పెట్టబడిన వారిపై శీఘ్రముగా విచారణ జరుపబడుతున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఫిబ్రవరిలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: పార్లమెంటు బడ్జెటు సమావేశం ఇదివరలో అనుకున్నదానికి రోగా ఫిబ్రవరి 3 వ తేదీన కాకుండా ఫిబ్రవరి 10 వ తేదీన ప్రారంభం అవుతుందని అనుకుంటున్నారు.

నేరనిరోధ చట్టంపై రాజ్యసభలో విమర్శ

రాజకీయపక్షాలు దౌర్జన్యం పరిహరిస్తే చట్టం రద్దుచేస్తామని మళ్ళీ నందా హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21:

నేర నిరోధక చట్టాన్ని మరో మూడు సంవత్సరాలపాటు పొడిగించటానికి ప్రతిపాదించబడిన బిల్లును రాజ్యసభలో ప్రతిపక్ష వర్గాలవారందరూ నేడు సమైక్యంగా ప్రతిఘటించారు.

ఈ బిల్లును గురించి ముగ్గురు కాంగ్రెస్ సభ్యులు మద్దతునిచ్చారు. నేరనిరోధానికి నిర్బంధించటం సమస్త న్యాయవిధానాలకు వ్యతిరేకమని న్యాయాధివతిగా లోగడను జేసిన శ్రీ పి. ఎస్. నరసా వాదించగా న్యాయవాద సభ్యుడు శ్రీ ఎస్. వరదక్ ఆయన వాదంపై పరోక్షంగా దెబ్బకొట్టారు. 'వాస్తవిక జగత్తులోకాకుండా సిద్ధాంతాల ప్రపంచంలో జీవిస్తున్నందుకు 'శ్రీ వరదక్' శ్రీ నరసాను విమర్శించారు.

ఈ బిల్లుపై దాడికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ ప్రతిపక్షాలను అణచివేయటానికి ఉద్దేశించబడిన నేరనిరోధక చట్టాన్ని పొడిగించటం న్యాయసమ్మతం కాదన్నారు.

గూండాలను తదితర సాంఘిక వ్యతిరేక శక్తులను అణచివేయటానికి ఈ చట్టాన్ని సమర్థంగా ఉపయోగించనందువల్ల దానిని కొనసాగించటం చెల్లుబడికాదన్నారు.

1966 డిశంబర్ 31 వరకు నేరనిరోధక చట్టాన్ని అమలు జరపటానికి వీలుకల్పించే యీ బిల్లును లోక్‌సభ యిదివరకే ఆమోదించింది. దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా, బిల్లును ప్రతిపాదిస్తూ ప్రతిపక్షంలోని రాజకీయపక్షాలన్నీ దౌర్జన్యాన్ని పరిహరిస్తామనే తమ పోలీసు అమలు జరిపే పక్షంలో దానిని ఉపసంహరిస్తామని మరొకసారి స్పష్టం చేశారు.

శ్రీ ముల్కా గోవిందరెడ్డి (పి. ఎస్. పి.) శ్రీ పి. ఎల్. కురీల్ (సోషలిస్టు), శ్రీ బి. డి. భోంరాజ్ (రిపబ్లికన్)లు, ప్రజల పాలక బాధకాల నివృత్తికి శాంతియుత విధానాల ద్వారా ఆందోళన సాగించటంలో తమ పార్టీల విశ్వాసాన్ని ఉద్ఘాటించారు. "దుష్టము, ప్రజాస్వామిక విరుద్ధము, నిరంకుశము, విఘాతకము" అయిన నేరనిరోధక చట్టాన్ని తక్షణం ఉపసంహరించాలని వీరు కోరారు. బిల్లును సమర్థిస్తూ శ్రీ నందా యింతకు ముందు యీ విధంగా చెప్పారు: "శాంతి భద్రతలకు ప్రమాదకరంగా పరిస్థితులను స్వప్రయోజనాలకు వినియోగించుకునే "వ్యవస్థీకృతమైన వర్గాలను" ప్రభుత్వం సహించజాలదు. దానిసలుగా చేయబడిన్నో ప్రజలెవరూ లేని దేశంలో విమోచనమనుడే ఆ వర్గాల ఉద్యమాలను అనుమతించే వీల్లేదు. అశాంతిని ప్రోత్సహించటానికి బాధ్యతైనవారిని గట్టిగా వ్యవహరించని పక్షంలో ప్రజలు, ప్రజాస్వామ్యంలో విశ్వాసాన్ని కోల్పోతారు.

కమ్యూనిస్టులు, కుతంత్రవాదులు 'ప్రమాద భూయిష్టమైన కార్యకలాపాలు కొనసాగిస్తున్నంతవరకు యీ చట్టంకింద వారిపై చర్య తీసుకొనవలసినదేనని కాంగ్రెస్ బెంచీనుంచి శ్రీ కె. సంతానం వాదించారు.

దేశంలో చైనా అనుకూలురు, గూఢచారులు తదితర జాతీయ వ్యతిరేకశక్తులు ఉన్నందువల్ల యీ చట్టం అవసరమైనదని శ్రీయుతులు శ్రీ జి. ఎస్. వరదక్, అలీదాదీ, శీల్‌భద్రయాజి (కాం) సూచించారు.

శ్రీ నందా మాట్లాడుతూ, యీ చట్టం పొడిగింపు స్వయంగా వాంఛనీయమైనదికాదనీ, దీనినమరికొంతకాలంపొడిగించాలనికోరటం తనకు అసహ్యంగా వున్నదని అన్నారు. వీలైనంత త్వరలో యీ చట్టానికి స్వస్తి చెప్పవలసినదంటూ, ప్రభుత్వం ఆ దృష్టిలో పనిచేస్తుందని మంత్రి హామీయిచ్చారు. లోగడ ఒకసారి యిదే సందర్భంలో స్వర్గీయ గోవిందవల్లభ పంత్ ప్రకంగించిన మాటకంటె యిప్పుడు పరిస్థితి కొంతమేలుగా ఉన్నదని ఆయన అంగీకరించారు.

నేర నిరోధకచట్టాన్ని తెస్తున్నప్పుడు, వివిధమైన సిద్ధాంతాలనుగురించి కాదనీ, సంఘక్రమాలను అదుపులో పెట్టటంకోసమేనని శ్రీనందా చెప్పినప్పుడు శ్రీ జి. మురహరి (సోషలిస్టు) మంత్రి మాటకు అడ్డుపడుతూ "మంత్రి శుద్ధ అబద్ధం" ఆడుతున్నారన్నారు.

దీనిపై చాలా మంది సభ్యులు. "మా ఉపసంహరించండి 'ఉపసంహరించు' అని కోరారు.

అప్పుడు అధ్యక్షస్థానంలోవున్న ఛైర్మన్ హిదాయతుల్లా సంప్రదాయానికి విరుద్ధమైన అవధాన్ని తొలగించటం జరుగుతుందన్నారు.

తరువాత శ్రీ మురహరి తన విమర్శను ఉపసంహరించుకుంటూ మన్నించమని మంత్రిప్రకటన 'సత్యదూర'మన్నారు.

దీనిపై శ్రీ నందా క్షమాపణ చెప్పి ఉపసంహరిస్తానని అన్నారు. తరువాత శ్రీ మురహరిని సభనుండి బహిష్కరించారు.

జాన్సన్‌ను హత్య చేస్తానన్న వ్యక్తి అరెస్టు

కాన్సాస్‌సిటీ, డిశంబరు 21: మొన్న రాత్రి పోలీసులు ఇక్కడికి సమీపంలోవున్న బెర్కలీలో ఒక వ్యక్తిని అరెస్టుచేశారు. "నేనే అధ్యక్షుడు జాన్‌సన్‌ను హత్యచేయడమే లక్ష్యం" అని వ్రాసివున్న కాగితం ఒకటి అతనిజేబులో వుంది.

అరెస్టుచేయబడిన వ్యక్తిపేరు రాబర్ట్ బిడుటి పెన్నెల్. వయస్సు 29 సంవత్సరాలు. పూర్వం బయోనారాష్ట్రంలో నివసిస్తూ వుండేవాడు.

అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్‌ను హత్యచేయాలనే సంకల్పం ఇతనికి వున్నదనే నేరం అరోపించడానికి పోలీసు అధికారులు సంకల్పించుకున్నారు.

పారిశ్రామిక, వ్యావసాయిక ఉపయోగములకు

Villiers

మార్క్ 12 ● మార్క్ 20 ● మార్క్ 25

రబ్బరు ఇరుసుతో ● హెవీ డ్యూటీ పేరు ● పెట్రోల్/కిరోసిన్ ఏర్పాట్లు ఇంజనులు

ది ఎన్‌ఫీల్డ్ ఇండియా లిమిటెడ్

మద్రాసు వారచే

(ఇండియాలో తయారైనవి)



పెట్రోలు ఆదాయము

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లిమిటెడ్

10 సెకండ్ లైన్ బీచ్ మద్రాస్-1

2 ఫ్యాక్టరీ రోడ్ బెంగుళూరు తిరుచ్చి రోడ్ కోయంబత్తూరు

కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే మూడుచోట్లా తక్షణం పనిచేస్తుంది...

రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది

విక్స్ వేపొరబ్ రెండు విధాల పనిచేస్తుంది—రాత్రి అంతా కూడా—ముక్కులోనూ, గొంతుకలోనూ, ఛాతీలోనూ, పనిచేసి మీ రొంప బాధను తొలగిస్తుంది. మీరు సులువుగా గాలిపీల్చుటకు, హాయిగా నిద్రపోవుటకు తోడ్పడుతుంది.

రొంప తొలిచిహ్నాలు కనబడగానే, ముక్కుపెందరి మీది, నొప్పి, గొంతుపుండూ, దగ్గూ, ఛాతీలో బారం, ఈ చిహ్నాలు కనబడగానే, విక్స్ వేపొరబ్ ఉపయోగించండి. కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే ఈ మూడు చోట్లా అంటే ముక్కూ, గొంతుకా ఛాతీలో వెంటనే పనిచేస్తుంది, రొంప బాధలను రాత్రికి రాత్రే దూరంచేస్తుంది.

నిద్ర పోయేముందు, విక్స్ వేపొరబ్‌ను, ముక్కు మీదా, గొంతుక మీదా, ఛాతీమీదా, వీపుమీదా బాగా రాయండి. వెంటనే మీకు, విక్స్ వేపొరబ్ చర్మాన్ని వెచ్చగా చేయడం కనబడుతుంది. అదే సమయంలో మీ సొంత శరీరపు వేడి విక్స్ వేపొరబ్‌ను సత్వరం కొనఊపిరి అవిరిగా మార్చి చేస్తుంది. ఈ అవిరిని మీరు రాత్రంతా ప్రతిసారీ ఊపిరి పీల్చినపుడల్లా లోనికి తీసుకొంటారు. ఈ అద్భుతమైన ద్విపరిచర్య. మీరు నిద్ర పోతున్నంత సేపూ జరుగుతూనే వుంటుంది. రొంప హెచ్చుగా బాధపెట్టే, ముక్కూ, గొంతుకా, ఛాతీలో ఉపశమనం కలుగజేస్తుంది. ఉదయానికల్లా మీ రొంప బాధాపరతు తగ్గిపోతుంది. మీరు తిరిగి ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు.

పెద్దపుగం ఇంటి సీసా — సాధారణపు సీసా — తక్కువ ధరగల పన్నుడబ్బా

విక్స్ వేపొరబ్

రుతుజలానికి చాలా మంచిది— పురుషులకు, స్త్రీలకు, పిల్లలకు

విక్స్ వేపొరబ్‌ను రొంపజమకూడే ఈ ప్రాంతాలలో ఉపయోగించండి.



తీవ్రమైన రొంపలకు అవిరిలో విక్స్ వేపొరబ్ ఉపయోగించండి

మీకు తేయపలసినంతల్లా ఒక చెమ్చాడు విక్స్ వేపొరబ్ మరుగు తున్న నీరుగల గిన్నెలో వేయడం. వెచ్చటి మీద, పెద్ద తువ్వాలునుగాని, దుప్పటినిగాని మీనుగు వేసుకొని వెలికితే కొనఊపిరి అవిరిని కొన్ని నిమిషాలలోనికి పీల్చండి. ప్రతి ఊపిరితోను ఈ కొనఊపిరి అవిరి బాధాకరమైన ప్రదేశాన్ని అయిదుపరిచి పనిచేస్తుంది. ముక్కు దిబ్బడను దూరంచేస్తుంది, బాగా లోపలవున్న ఊపిరితిత్తుల ఛాతీని తొలగించి చేస్తుంది.

కాల్ గ్యాస్

హోటళ్ళకు, రెస్టారెంట్లకు మిక్కిలి ఆదర్శమైనది

కాలం, ఖర్చు ఆదాచేస్తుంది

కాల్‌గ్యాస్ ఒకేసారిగా పేడిమి యిచ్చి వంటకాలం యెన్నో గంటలు ఆదాచేస్తుంది. దాని మంటను అవసరాన్నిబట్టి పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. సులభంగా కాల్‌గ్యాస్ కాలము, ఖర్చు ఆదాచేస్తుంది.



ఇంటిదగ్గరే ఖర్చు లేకుండా తెప్పించుకోండి. మీ ఆర్డర్లు వెంటనే పంపండి.

CALTEX

A CALTEX PRODUCT

ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కంపెనీ

సైన్యంలోకి ప్రత్యేక రిక్రూట్‌మెంటు

